

ఆత్మకూరులో బాధిత కుటుంబాన్ని పరామర్శిస్తున్న ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి

# కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటా

- ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి
- బాధిత కుటుంబాలకు పరామర్శ

ఆత్మకూరు, అక్టోబర్ 20 : కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటానని పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో ఇటీవల వివిధ కారణాలతో మృతి చెందిన ఏరుకొండ వెంకటలక్ష్మి, మునిగంటి భాగ్యలక్ష్మి, ఎండీ సాధిక్, బాచి, పానకాని స్వామి, పాయిరాల సమ్మక్క, బయ్య సాంబయ్య కుటుంబాలను ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి పరామర్శించారు. ఈ సందర్భంగా మృతుల చిత్ర పటాలకు పూలమాలను వేసి నివాళులర్పించారు. పరామర్శించిన వారిలో జడ్పీటీసీ కక్కెర్ల రాధికారాజు, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు లేతాకుల సంజీవరెడ్డి, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి కుమారస్వామి, వైస్ ఎంపీపీ రేవూరి సుధాకర్‌రెడ్డి, మాజీ మార్కెట్ చైర్మన్ కాంతాల కేశవరెడ్డి, బీఆర్ఎస్ నాయకులు భగవన్‌రెడ్డి, రవీందర్, వెంకటరమణ పాల్గొన్నారు.

**పరకాలలో..**

పరకాల: మండంలోని పలు గ్రామాల్లో బాధిత కుటుంబాలకు ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి పరామర్శించారు. మండలంలోని లక్ష్మీపురం, హైబోత్ పల్లి గ్రామాలకు చెందిన పుట్ట రాజయ్య, పుట్ట రాములు, కసగోని అర్చన ఇటీవల మృతి చెందారు. కాగా, వారి చిత్రపటాలకు పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, వారి మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ మొగిలి, వైస్ ఎంపీపీ చింతిరెడ్డి మధుసూదన్ రెడ్డి, బీఆర్ఎస్ మండల మాజీ అధ్యక్షుడు ఆముదాలపల్లి అశోక్, పల్లె బోయిన రాజు పాల్గొన్నారు.

**నడికూడలో..**

నడికూడ: మండలంలోని పులిగిల్ల గ్రామంలో ఇటీవల వివిధ కారణాలతో మృతి చెందిన చెన్న వజ్రమ్మ, భోగం సాయిలు, గజ్జి కృష్ణ సాగర్ కుటుంబాలను ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి శుక్రవారం పరామర్శించారు. ఈ సందర్భంగా వారి చిత్రపటాలకు పూలమాల వేసి నివాళులర్పించారు. వారి కుటుంబాలలకు అండగా ఉంటామని హామీ ఇచ్చారు. అలాగే కొద్ది రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్న పులిగిల్ల గ్రామానికి చెందిన బీఆర్ఎస్ ఎస్సీ సెల్ అధ్యక్షుడు ఇనుగాల సదానందంను ఎమ్మెల్యే చల్లా పరామర్శించారు. ప్రస్తుత ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పాలకుర్తి సదానందం, వైస్ ఎంపీపీ చందా కుమారస్వామి, పార్టీ అధ్యక్షుడు దురిశెట్టి చంద్రమౌళి, కార్యదర్శి గణపతిరెడ్డి, బీఆర్ఎస్ నాయకులు జైపాల్ రెడ్డి, రవీందర్ ఉన్నారు.

# అభివృద్ధిని చూసి బీఆర్ఎస్‌కు పట్టం కట్టాలి



మాట్లాడుతున్న బీఆర్ఎస్ నాయకుడు రామకృష్ణ

దామెర, అక్టోబర్ 20 : గ్రామాలను అన్నివిధాలా అభివృద్ధి చేసి, ప్రజలకు మౌలిక వసతులు కల్పించిన బీఆర్ఎస్‌కు భారీ మెజార్టీ ఇచ్చి పట్టం కట్టాలని జిల్లా ఎంపీటీసీల ఫోరం అధ్యక్షులు, బీఆర్ఎస్ దామెర మండలాధ్యక్షుడు గండు రామకృష్ణ కోరారు. శుక్రవారం మండలంలోని దమ్మన్నపేట, ఓగులాపురం, తక్కళ్లపహాడ్ గ్రామాల్లో బీఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశాలు జరిగాయి. ముఖ్య అతిథిగా పాల్గొన్న గండు రామకృష్ణ మాట్లాడుతూ సీఎం కేసీఆర్ పాలనలో రైతులకు రైతు బంధు, 24 గంటల కరెంటు, ఆసరా పెన్షన్లు, కల్యాణ లక్ష్మి వంటి బృహత్తర సంక్షేమ పథకాలు అమలయ్యాయని వాటితో ప్రజలు సంతోషంగా ఉన్నారన్నారు. పేదవాడి ఆకలితీర్చే సీఎం కేసీఆర్ మరో బృహత్తర పథకమైన సౌభాగ్యలక్ష్మి పథకంతో మహిళలకు రూ.3 వేలు, ప్రతి ఇంటికీ కేసీఆర్ బీమా పథకం కింద రూ.5 లక్షలు, ఆరోగ్యశ్రీ కింద రూ.15 లక్షలు ఇచ్చేందుకు ముందుకు వచ్చారని, మరోసారి సీఎం కేసీఆర్‌ను, ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డిని ప్రజలు ఆశీర్వదించి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ సమావేశాల్లో ఎంపీపీ కాగితాల శంకర్, వైస్ ఎంపీపీ జాకీర్‌అలీ, సర్పంచ్‌లు పుల్యాల రాణిరఘుపతిరెడ్డి, కేతిపల్లి సరోజనారెడ్డి, బింగి రాజేందర్, పీఏసీఎస్ చైర్మన్ బొల్లు రాజు, మండల కో-ఆప్షన్ సభ్యుడు అక్తర్, పీఏసీఎస్ డైరెక్టర్ గుండా చంద్రమోహన్, మాజీ సర్పంచ్ పున్నం సంపత్, మాజీ ఏఎంసీ వైస్ చైర్మన్ దాడి మల్లయ్య, బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి ముదిగొండ కృష్ణమూర్తి, యూత్ మండలాధ్యక్షుడు మెంతుల రాజు, కేతిపల్లి శ్రీధర్ రెడ్డి, రాధాకృష్ణ, మాజీ సర్పంచ్ పీ భిక్షపతి, రమేశ్, మాజీ ఎంపీటీసీ కమలాకర్, బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు రమేశ్ పాల్గొన్నారు.

## పూలను పూజించే సంస్కృతి మనది

నడికూడ, అక్టోబర్ 20 : పువ్వులను పూజించే గొప్ప సంస్కృతి గల ఏకైక రాష్ట్రం తెలంగాణ అని చల్లా జ్యోతి అన్నారు. శుక్రవారం మండలంలోని చర్లపల్లి గ్రామంలో నిర్వహించిన బతుకమ్మ వేడుకల్లో ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి సతీమణి జ్యోతి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత బతుకమ్మ పండుగకు సీఎం కేసీఆర్ ప్రత్యేక గుర్తింపు తీసుకొచ్చారన్నారు. ఈ సందర్భంగా మహిళలు పూలతో బతుకమ్మలను పేర్చి, కొలాటాలతో ఆటలు ఆడారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మచ్చ అనసూర్య, జడ్పీటీసీ కేసుమలత, పాడి కల్పన దేవి, ప్రజా ప్రతినిధులు, నాయకులు, మహిళలు పాల్గొన్నారు.



చర్లపల్లి బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్న చల్లా జ్యోతి, ఎంపీపీ, జడ్పీటీసీ

# అల్లరి

ALLARI



## చెప్పుకోండి



1. ‘పిల్లలమర్రి’ ఏ జిల్లాలో ఉన్నది?
2. భగీరథి, అలకనంద నదులు ఎక్కడ కలుస్తాయి?
3. స్వతంత్ర భారత తొలి ఉపరాష్ట్రపతి ఎవరు?

## పదసృష్టి



కింద ఇచ్చిన పదంలోని అక్షరాల సాయంతో ఎన్ని కొత్త పదాలను సృష్టించగలరో చూడండి.

**Little**

Ex : Tile



**ఆర్. మానస**
రాయిలాపూర్

## కథ

# గంగిగోవు పాలు..



**పూర్వం** ఒక ఊళ్లో రాముడు, కృష్ణుడు అనే అన్నదమ్ములు ఉండేవారు. రాముడు ఎప్పుడు చూసినా లొడలొడా మాట్లాడుతూనే ఉంటాడు. కబుర్లు ఆపడం అనేదే ఉండదు. కృష్ణుడు అలా కాదు.. తక్కువ మాట్లాడుతాడు. కానీ, ఆ మాటల్లో ఎంతో ప్రేమ ఉంటుంది. మాటలు తగ్గించమని ఎంత చెప్పినా.. రాముడు వినేవాడు కాడు. రోజూ తెలివికి సంబంధించి ఏదో ఒక ప్రశ్న అడిగి.. ఆ ఇద్దరితో సమాధానం చెప్పించేవాడు వాళ్ల తాతయ్య. ప్రతిరోజూ కృష్ణుడే సరైన సమాధానం చెప్పేవాడు. దాంతో రాముడు చిన్నబుచ్చుకునే వాడు. అప్పుడు తాతయ్య.. ‘‘ఒరేయ్! రాముడూ! మాట్లాడే వాళ్లు తక్కువ వింటారు. ఎక్కువ వినే వాళ్లకే ఎక్కువ జ్ఞానం వస్తుంది. ఆ విషయం నీకు ఎన్నిసార్లు చెప్పినా అర్థం కాదు. కృష్ణుడు అది పాటిస్తున్నాడు కాబట్టే.. వాడి తెలివితేటలు ఎక్కువ ఉన్నాయి’’ అన్నాడు. మరింత వివరంగా చెప్పమన్నట్లు తాత వైపు చూశాడు రాముడు. ‘‘ఏం లేదురా! ఒక ఊరిలో ఒక ధనవంతుడు, ఒక బీదవాడు ఉన్నారు. ధనవంతుడు ప్రతిరోజూ బోలెడు మందికి అన్నం పెట్టేవాడు. బీదవాడు మాత్రం రోజూ ఒక్కరికే భోజనం పెట్టేవాడు. అలా.. ఇద్దరూ అన్నదానం చేసినా, బీదవానికే మంచిపేరు వచ్చింది. ధనవంతుడి గురించి అసలు ఎవరూ చెప్పుకోలేదు. ఎందుకంటే.. ధనవంతుడు తనకు బాగా డబ్బులు ఉన్నాయని.. పక్కనున్న హోటల్ నుంచి భోజనాలు తెప్పించేవాడు. ఇంట్లో పనివాళ్లతో వడ్డింపులు చేయించేవాడు. అదే బీదవాడు .. తానే స్వయంగా వంట చేసేవాడు. ఒక్కరికే అయినా.. ‘ఇది కావాలా? అది కావాలా?’ అని అడుగుతూ, కొసరి కొసరి వడ్డించేవాడు. అతిథి భోజనం చేస్తున్నంత సేపూ పక్కనే కూర్చునేవాడు. చక్కటి కబుర్లు చెప్పేవాడు. ఆ ఆప్యాయతకే అతిథికి సగం కడుపు నిండిపోయేది. చేతులు కాళ్లూ కడుక్కున్నాక.. అతణ్ని గుమ్మం దాకా సాగనంపి మరీ వచ్చేవాడు. ఇందులో రహస్యం నీకు అర్థమయ్యిందా? మనసు పెట్టి చేసిన వంట, పెట్టిన భోజనం అవతలివారికి ఎంతో సంతృప్తిని ఇస్తాయి. అంతేకానీ, వేలాది రూపాయలు ఖర్చుపెట్టి, వేలం వెర్రిగా విందు పెట్టామంటే కాదు. వచ్చిన వారిని పలకరించాలి కదా! అదే లేనప్పుడు ఇలా జరుగుతుంది. అందుకే.. ‘గంగిగోవు పాలు గరిటెడైనా చాలు’ అంటారు!’’ అంటూ కథను ముగించాడు తాతయ్య. ఆ కథ విన్న తర్వాత రాముడిలోనూ మార్పు వచ్చింది. ఎక్కువ వినడం, తక్కువ మాట్లాడటం అలవాటు చేసుకున్నాడు.


**- యలమర్తి అనురాధ**



అసూయపడే వారితో మన అభివృద్ధి గురించి, ఆవేశపడే వారితో మన ఆలోచనల గురించి చెప్పుకోవడం.. మూర్ఖత్వం!

**- గౌతమ బుద్ధుడు**

## పెద్దల మాట



## తేడాలు కనిపెట్టండి

**ఒకేలా కనిపిస్తున్న ఈ రెండు చిత్రాల్లో 5 తేడాలున్నాయి. అవేంటో కనిపెట్టండి.**

## ఆ పదమేంటి?

**ఇచ్చిన ఆధారాలను బట్టి సరైన పదాన్ని కనుక్కోండి.**



S _ _ _ _ _ _

E W T E A R

## టంగ్ ట్విస్టర్స్

I scream you scream, we all scream for ice cream

జవాబులు : చెప్పుకోండి : 1. మహబూబ్‌నగర్, 2. దేవప్రయాగ్, 3. ఎస్. రాధాకృష్ణన్; ఆ పదమేంటి? : SWETTER

పిల్లలూ! మీరు గీసిన బొమ్మలు, రాసిన కథలు, జోక్స్ మాకు పంపండి. బాగుంటే ప్రచురిస్తాం. మా చిరునామా :
zindagi@ntnews.com